జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

బుధవారం 5,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు 10


## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల ఎంపికను పూర్తి చేయాలి..

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, ప్రజా జ్యోతి.

మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకానికి జిల్లాలో ఎంతమంది ఎంపికయ్యారని, ఎన్ని దరఖాస్తులు ఇప్పటి వరకు వచ్చాయనే, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంపికకు సంబంధించిన విధివిధానాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు.

వివరాలు 2లో..





# అర్ధరాత్రి అక్రమ మొరం దందా...

**- అవసరం ఉన్నవారికి అధిక రేట్లకు విక్రయం - లీడర్లకు జంకుతూ చోద్యం చూస్తున్న అధికారులు..**

శాయంపేట మార్చి 4 ప్రజా జ్యోతి :

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో గత నాలుగు రోజుల నుండి అర్ధరాత్రి అడ్డగోలుగా అక్రమ మొరం దందా జోరుగా సాగుతుంది. అధికారులకు తెలిసిన అధికార పార్టీ లీడర్లకు జంకుతూ చోద్యం చూస్తున్న అధికారుల పై పలువురు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఎలాంటి అనుమతులు లేకుండా కాంగ్రెస్ లీడర్ల ప్రోత్బలంతో పత్తిపాక గ్రామంలో గత నాలుగు రోజుల నుండి అర్ధరాత్రి అడ్డగోలుగా మొరం తవ్వకాలు నిర్వహిస్తూ ఒక ట్రిప్పుకు 800 నుండి నుండి 1000 రూపాయల చొప్పున కావాల్సినవారికి పోసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతుందని రాత్రి వేళల్లో ఇంత జరుగుతున్న అధికారులకు సైతం సమాచారం తెలుపుతున్న పట్టి పట్టనట్టుగా వ్యవహరించడంపై గ్రామస్తులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్ల యజమానులు లీడర్ల అండదండలతో అక్రమ మొరం దందా నిర్వహిస్తూ అందిన కాడికి దోచుకోవడమే లక్ష్యంగా ఎంచుకున్నారనిఅర్ధరాత్రి వేళలో పోలీసు పెట్రోలింగ్ వాహనం తిరుగుతున్న కూడా ఎలాంటి భయం లేకుండా మొరం దందా సాగిస్తున్నారు. పోలీసులు కూడా చూస్తూ వెళ్ళిపోతున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేకపోవడంపై మొరం దొంగలతో పోలీసులు కూడా చోద్యం చూస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణమే మైనింగ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అక్రమంగా మొరం దందాను ఆపి తవ్వకాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నాను .

**- తహసిల్దార్ సత్యనారాయణ ను వివరణ కోరగా..**

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ఎవరికి ఎలాంటి మట్టి తవ్వకాలు మొరం తవ్వకాలు లాంటి




అనుమతులు ఇవ్వలేదు, ఎవరైనా అనుమతులు లేకుండా తవ్వకాలు నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసువారికి సమాచారం తెలిపి మొరం దందా నిర్వహించకుండా రాత్రివేళలో పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు తిరిగేలా చేస్తామని అన్నారు అక్రమ తవ్వకాలు జరిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల ఎంపికను పూర్తి చేయాలి..



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఈ పథకానికి తల్లితండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. అర్హుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాల రక్షా భవన్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం శ్రీనివాసులు,జి సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.
ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలి..

## కాంగ్రెస్ పార్టీ దామెర మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి..



**దామెర, మార్చి 4 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని దామెర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి విద్యార్థులకు సూచించాడు. ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లకు గురికాకుండా పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో రాయాలని సూచించారు. కళాశాల యాజమాన్యం మరియు తల్లిదండ్రులు ర్యాంకుల కోసం చేసే ఒత్తిడిలో విద్యార్థులు బలి కావద్దని ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్షలను ర్యాంకుల కోసం కాకుండా తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సొంత ఆలోచనతో పరీక్షలు రాయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సరైన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రానికి తీసుకోమనే నిబంధనను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించేస్తూ ఐదు నిమిషాల సమయం గ్రేస్ టైం ఇవ్వటం పట్ల విద్యార్థుల్లో ఎంతో ఆనందం వెల్లు వెత్తినదన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసి మంచి ఉత్తమమైన ఫలితాలను సాధించాలని ఆయన కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటం నిషేధం...

### 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు....

### వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, (ప్రజా జ్యోతి) :** వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో రేపటి నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో 163 బి. ఎన్. ఎన్. ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపటి నుండి గుంపులు ఉండడం, ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయి. అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

# ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

**హసన్ పర్తి, మార్చ్-04(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఇ-టెక్నో పాఠశాలలో మంగళవారం విజ్ఞాన ప్రదర్శన నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ %ఁ% కరస్పాండెంట్ శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను, నూతన ఆవిష్కరణలుగా మలచాలని, భవిష్యత్తులో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, దేశానికి మంచి పేరు తేవాలని ఆశిస్తూ, ఆశీర్వదించారు. నిత్యజీవితంలో ఎదురయ్యే పరిస్థితులను విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని, వాటిని నియంత్రించడానికి పరిష్కార మార్గాలను చూపే విధంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.
విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో అందుబాటులో ఉన్న పరికరాలను ఉపయోగించి 100కు పైగా కొత్త వస్తు కళాఖండాలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో రోబో,గడ్డిని కోసే పరికరం, మూత్రపిండాలు పనిచేసే విధానం, వాటర్ ఓవర్ లో అలారం, శ్వాస వ్యవస్థ పరమాణు నిర్మాణం, మినీ చిల్లి కట్టర్, హైడ్రాలిక్ బ్రేక్, ఎయిర్ కూలర్, ఇరిగేషన్, అగ్నిపర్వతం, వాటర్ స్మోకింగ్, రోడ్డు పాన్ హౌస్ మొదలైనవి విద్యార్థిని విద్యార్థులు తయారు



చేసినట్లు శ్రీ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి గారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీమతి సిహెచ్ హారిక-భగవాన్ రెడ్డి, అకాడమిక్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, గణిత మరియు సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి,రాజ్ కుమార్, రూపా దేవి, శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి

### - సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి - మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లిమార్చి4 (ప్రజాజ్యోతి) :**
హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ఫోకస్ చేపట్టారు. 7 మండలాల్లో వ్యక్తిగత సమస్యలు, గ్రామాల సమస్యల పై తక్షణ పరిష్కారానికి చొరవ చూపాలని,సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ వేదికగా రోజంతా వినతుల స్వీకరించారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించాలని సూచించారు.
మండలాల వారికి ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్స్ చేపట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్.
హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసానిచ్చారు.ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు



తీసుకోవాలని అటు అధికారులకు ఇటు గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీభవనాలు , కమ్యూనిటీ హాల్ లు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి వద్దకు తీసుకొచ్చారు.గ్రామాల్లో పాత కొత్త నేతలు సమన్వయం చేసుకొని పని చేయాలని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత నేతలు మంచి పేరు తెచ్చుకోవాలని, గ్రామాల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా అన్ని మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు పని చేయాలని సూచించారు..
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అమలు చేస్తున్నామని గ్రామాల్లో ఇవి రాని వారు వెంటనే అధికారుల వద్ద పిర్యాదు చేయాలని సూచించారు. ఇందుకు పార్టీ నేతలు వారికి అండగా ఉండాలన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని ఇంకా ఎవరికైనా రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి కాకపోతే వెంటనే వ్యవసాయ అధికారులను కలిసి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు త్వరలో అందిస్తున్నామని ఎన్నికల కోడ్ అయిపోయిన తరవాత కొత్త రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల అయ్యాయని ఎవరికైనా భూమిలేని ఉపాధి కూలీలకు డబ్బులు జమ కాకపోతే తెలిపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎవరెంతో వారికంత న్యాయం చేయడానికి కుల గణన చేశామని ఈనెల 6 న జరిగే కేబినెట్ లో 42 శాతం రిజర్వేషన్ ల చట్టబద్ధత పై కేబినెట్ ఆమోదించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టాలి

- రైస్ మిల్లర్ల పై తనిఖీలు నిర్వహించాలి
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**చిట్యాల మార్చి, 4(ప్రజాజ్యోతి):** మార్చి 4, అక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టి రైస్ మిల్లర్లపై తనిఖీలు నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మెస్ ఓ కు వినతి పత్రాన్ని అందించారు. మారే పల్లి మల్లేష్ మా ట్లాడుతూ రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకు ంటున్న డీలర్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎప్పటి కప్పుడు జిల్లా అధికారులు రైస్ మిల్లర్లలో తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట కనకం తిరుపతి ఉన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**మరిపెడ, మార్చి 04(ప్రజాజ్యోతి)**
ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యార్థు లకు అన్ని సౌక ర్యాలు కల్పించాలని తొర్రుర్ ఆర్డీవో గణేష్ సూచిం చారు. మం గళవారం ఆయన మరిపెడ మండలంలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను చిన్నగూడూరు తహసీ ల్దార్ మహబూబ్ అలీతో కలిసి పరిశీలించారు. ఆయన అధికా రులకు పలు సూచనలు చేశారు. తొలుత మరిపెడ జూనియర్ కళా శాల, టీఎస్ మోడల్ స్కూల్ సెంటర్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అన ంతరం విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నం మెస్ సంబంధించి వంటశాలను ,మెనూను పరిశీలించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు.ఆయన వెంట మరిపెడ ఆర్ఐ శరత్ కుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్.ఆర్.ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి ,మార్చి 4, ప్రజా జ్యోతి**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం పెరికేడ్ గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత వెంకన్న తల్లి ఐత ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి.స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు తాజా మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు విదేశీ పర్యాటకులు రాక

- ప్రసాద్ స్కీం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని,ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. మంగళ వారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప లో ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారు లతొ కలసి పరిశీలించారు. అనంత రం కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న మే రెండవ తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలుదేశాలకు చెందిన పోటీ మహి ళలు పోటీహైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని,దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20వ తేదీ లోపు పూర్తిచేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించా రు.కాకతీయ కట్టడాలను ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయాదేశాల సుందరీ మణులను పర్యాటక ప్రాంతాలకు తీసుకు రావడానికి ప్రభుత్వం చర్య లు తీసుకుంటున్నదని ఆయన వివ రించారు.

ప్రపంచదేశాల పర్యాట కులను ఆకట్టుకునే విధంగా ఏర్పా టుచేయాలని అధికారులను ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,డిపిఓ దేవరాజ్, అసిస్టెం ట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.ధనరాజ్, విజయ్ కుమార్,ఎంపిడిఓ రాజు,తహశీల్దార్ గిరిబాబు, ఎంపీఓ శ్రీనివాస్,సైట్ ఇంచార్జి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు



**పర్వతగిరి, మార్చి 04(ప్రజా జ్యోతి):**
పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గం శా సనసభ్యులు కె ఆర్ నాగరాజు జన్మదిన సందర్భ ంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ కేకు కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, దేవస్థానం డైరెక్టర్లు దారంపూర్ణ చందర్, బందెల వెంకన్న,బోట్ల వీరస్వామి,ఎస్టి సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ నాయ కులు నరుకుడు రవీందర్, రాఘవులు, రతన్ రావు,యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్య క్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్న పేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియో జకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ , నీరటి ప్రశాంత్, నూనె మణికంఠ, వంగ సాయి, ఎండి సుల్తానా, మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండి సర్వర్, మాధవరావు,సొసైటీ డైరెక్టర్ల జూలపల్లి గంగాధర్ రావు, చాంప్లా నాయక్, సీనియర్ నాయకులు చందర్ రావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## మరిపెడలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మరిపెడ,మార్చి04(ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా పూర్తిస్థాయి బాధ్యత లతో రోజంతా విద్యార్థులు విద్యాబోధన చేశారని ప్రధానోపాధ్యాయులు ఎర్వ అనంత రావు తెలియ జేశారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థు లలో ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం మరియు బాధ్యత పెరుగుతాయని వివరించారు.ఈ స్వ యం పరిపా లనా దినోత్సవంలో విద్యా ర్థులు ప్రధానోపాధ్యాయు లుగా స్వప్న,కలెక్టర్ గా మణికంఠ,ఆర్జేడి గా దామోదర్, డిఈఓ గా సోనియా, ఎంఈఓ గా అం జలి,ఉపాధ్యా యులు గా కొందరు విద్యార్థులు, బోధ నేతర సిబ్బందిగా మరికొందరు మొత్తంగా 45 మంది స్టాఫ్ వివిధ పాత్రలు పోషించారు. అనం తరం జరిగిన సమావేశంలో ఉత్తమ ప్రద ర్శన కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.విద్యార్థుల ప్రదర్శన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్ మరియు ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి,శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్,శౌరి,లెనిన్, ప్రసాదరావు, సారయ్య,జహేదా ,అనిత,రాజకు మారి,సుధా, మంజుశ్రీ,భువనేశ్వరి ,శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరారం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**మరిపెడ,మార్చి 04(ప్రజా జ్యోతి):**
విద్యార్థులు ఉపాధ్యయ వృత్తి గురించి తెలుసు కోవాలని,ఉపాధ్యాయుడు అంటే సమాజంలో అం దరితో గౌరవించబడే వృత్తి అని వీరారం పాఠశాల హెచ్ఎం లక్ష్మి నిర్మల అన్నారు.మంగళవారం మరి పెడ మండలం వీరారం పాఠశాలలో స్వయం పరి పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపా ధ్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోధిం చారు. డీఈఓ గా బానోతు హారిక, ఎంఈవోగా అజ్మీరా కార్తిక్,హెచ్ఎంగా చిదుముల సంధ్య వ్యవరిం చారు. హెచ్ఎం లక్ష్మీ నిర్మల మాట్లాడుతూ పిల్లలం దరూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారని అలాగే విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి గురించి తెలు సుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఆర్ మధు, ఎం రవి,పి జానకి వి వెంకట్, పి అనిల్ కుమార్,యూ వెంకట్, మధు బాబు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యపరంగా శ్రద్ధ వహించాలని

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, ప్రజా జ్యోతి**
మహిళా దినోత్సవం సందర్భంగా సోమ వారం నాడు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడల పోటీలను హనుమకొండ కలెక్టరేట్ లోని లాంజ్లో మరియు టీజీవో భవన్ లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంబించారు.నిరంతరం కుటుంబ సభ్యుల క్షేమం కోసం అహర్నిశ లు కృషి చేస్తూ ఉంటుందని,స్ట్రెస్ రిలీఫ్ కావడానికి పాటల పోటీలు నిర్వహించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు.జిల్లా అధికారులు, తెలంగాణ గెజి టెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రాం రెడ్డి గారు, కార్యదర్శి ఫణి కుమార్, సహ అధ్యక్షుడు అనురాధ గారు, నీరజ గారు, హనుమ కొండ కార్యదర్శి డా క్టర్ ప్రవీణ్ కుమార్, రాజేష్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీ ప్రియ, చేతన, హేమ లత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరు ణ, పవిత్ర, జయంతి లు హాజరయ్యారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన కోసం చదవాలి

**- పదవ తరగతిలో వందశాతం పలితాలు సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**పాలకుర్తి మార్చి04 ( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని బాషారత్ ఫంక్షన్ హాల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు చేపట్టిన వినూత్న విజయోస్తు మండల స్థాయి ప్రేరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధికారులు, విద్యార్థులు. పూల మొక్కలు అందించి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంస్వతి దేవి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం ఉన్నందున ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలని, ప్రతి విద్యార్థి కనీసం ఆరున్నర గంటలు నిద్ర పోయినప్పుడే మెదడు పని తీరు మెరుగ్గా పనిచేస్తుందని, చదివి నవిగుర్తుంటాయన్నారు. సమయానికి ఆహారం తీసుకోవాలని, సురక్షిత తాగునీరు సేవించాలని, ప్రతి రోజూ రివిజన్ చేసి పరీక్షలకు రావాలని తెలిపారు. రానున్న ప్రీ-ఫైనల్ పరీక్షలు ఎంతో కీలకమని, ఆ పరీక్షలను సమయానుగుణంగా రాయాలని, 3 గంటల్లో మూడు సెక్షన్ ల వారీగా ప్రశ్నలకు సమాధానాలు రాయాలని, బిట్ పేపరు పూర్తిచేయాలని తెలిపారు. గణితం స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్ లోని అంశాలను క్షుణ్ణంగా సాధన



చేయాలని ఉన్నారు.ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, సబ్జెక్టులపై ఎక్కువ దృష్టి సారించాలని, భయాన్ని విడిచి సమయాన్ని వృథా చేయకుండా ఫలితాలు సాధించాలని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని పరీక్షల భయాన్ని విద్యార్థుల్లో తొలగించే విధంగా ఉపాధ్యాయులు కౌసెల్లింగ్ ఇవ్వాలని తెలిపారు. సబ్జెక్టులో వెనుకంజలో ఉన్న విద్యార్థులను దత్తత తీసుకొని ప్రత్యేక శ్రద్ధ తో చదివించాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాములు, ఏఎంఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలి

**కాట్రపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహాము ఏర్పాటుకు భూమి పూజ**



**రాయపర్తి, మార్చి, 4 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ వినతి మేరకు వారు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వివేకానంద విగ్రహం కావాలని కోరగా వెంటనే స్పందించి వారి వినతి మేరకు విగ్రహాన్ని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చి, మంగళవారం కొబ్బరికాయ కోట్టి, ముగ్గు పోసి పనులను ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ యూసఫ్.స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులు శ్రీనివాస్, ముప్పిడి మహేష్, బోనగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న మొక్కజొన్న డీలర్స్

**- రైతుల గోస పట్టించుకోని అధికార యంత్రాంగం**
**- మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ**



**వాజేడు, మార్చి, 4(ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగాల గ్రామపంచా యతీ పరిధిలోగల రైతులు బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి పూర్తిగా నష్టపోయామని పొడపాటి ఆదిలక్ష్మి, ఇల్లెందుల వేణుబాబు, లేగల నాగేశ్వరరావు, మాడుగుల నరసింహారావు, లేగల పెదబాబు, గగ్గూరి సంజీవరావు, ఇల్లెందుల చిరం జీవి అను రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా రైతుల పంట నష్టాన్ని ఎమ్మార్పీఎస్ వాజేడు మండల అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, రైతులతో కలిసి మొక్క జొన్న పంటను పరిశీలించి మాట్లాడుతూ కొంగాల పంచాయతీ పరిధిలోని రైతులకు ఎకరానికి నాలు గు టన్నుల దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పి హైటెక్ కంపెనీ వెంకటాపురం మండలానికి చెందిన డీలర్ దగ్గర విత్తనాలు తెచ్చి పంట సాగు చేశారని, ఆరు కాలం కష్టపడి రైతులు పంట సాగు చేస్తే ఒక్కగింజ కూడా పోసుకోలేదని, దిగుబడి రాకపోవడం వల్ల మొక్కజొన్న రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఈ విషయంపై గత వారంరోజుల క్రితం మండల వ్యవసాయ శాఖ ఏఈఓ రాధిక మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ నాలుగు ఎకరాలు చేసిన రైతుకి అర ఎకరం నష్టపరిహారం కింద పరిగణలోకి తీసుకోవడం సరి కాదని, ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు పేట సమ్మాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు లేగల రవి మాదిగ, కార్యదర్శి మాడుగుల జ్యోతి ప్రసాద్ మాదిగ, కేసరి రాజు మాదిగ, మండల ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు లేగల.ప్రవీణ్ మాదిగ, సత్యనారాయణ, రైతులు, పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండ ఎస్. ఆర్. ఆర్. ఫౌండేషన్

**- ఎండి శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి, మార్చి 4, (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల సుధాకర్ తండ్రి పిట్టల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్.అర్.అర్ .ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ప్రసాద్, చందు రామ్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గొల్లపల్లి రమేష్, పార్టీ ముఖ్య నాయకులు మద్దెబోయిన కుమార్, కిషన్, దాసరి ఉప్పలయ్య, తాళ్లపెల్లి రాజు, ముంజల రవీందర్, కొమురయ్య, బండ ఉప్పలయ్య, దొమ్మటి అంజయ్య, పొన్నల మహేష్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల విజయం

**పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేసు సతీష్ కుమార్**



**గణపురం మార్చి, 4(ప్రజాజ్యోతి):**

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపు ఉపాధ్యాయ లోక విజయమని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దేసు సతీష్ కుమార్ పేర్కొన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించడంతో మంగళవారం పలు పాఠశాలల్లో పీఆర్టీయూటీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో టపాసులు కాల్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల పుర్తి అవగాహన కలిగి ఉన్న శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో ఉపా ధ్యాయ హృదయాల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. రానున్న రోజు ల్లో అందరికీ అందుబాటులో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రానికి కృషిచేయాలని కోరారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దూలం కుమా రస్వా మి గౌడ్, పీఆర్టీయూటీఎస్ మండల బాధ్యుడు రఘునాథ రెడ్డి, కొమ్మెర శ్రీని వాస్ రెడ్డి, యుగంధర్ బాపు రాజేందర్, స్రవంతి బాబురావు, చందు, శ్రావ ణ్, చంద్రమౌళి, జలంధర్, తిరుపతి, జ్యోతి, భాగ్యలక్ష్మి, పద్మ, రేఖ, కు మార స్వామి, రాంబాబు, ముస్తఫా, జోష్న, అఫ్రోజ్, చంద్రకళ, సుధాకర్ రెడ్డి సాం బయ్య, భాస్కర్, విజయలక్ష్మి, దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుని సన్మానించిన కళాకారులు



**చిట్యాలమార్చి, 4(ప్రజాజ్యోతి):**ఫిబ్రవరి 4, ప్రస్తుత అధ్యక్షులు కార్ డ్రైవర్ ఐలయ్య ప్రధాన కార్యదర్శి రమేష్ లను కళాకారులు చేయూత ఫౌండేషన్ చైర్మన్ కవి గాయకుడు మేదర్ సునీల్ శాలువాతో సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ సమాజంలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే వారు జర్నలిస్టులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సరిగమన రాజేందర్ దాసరపు నరేష్ ఉపాధ్యక్షులు పుల్ల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లను పంపిణీ కై తాసిల్దార్ కార్యాలయంలో వినతి



**చిట్యాల మార్చి, 4(ప్రజాజ్యోతి):** స్థానిక రైతు వేదికలో నిరుపయోగంగా ఉన్న కుట్టు60 మిషన్లు అర్హులకు పంపిణీ చేయాలని ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు కుట్టుమిషన్లను పంపిణీ చేయాలని తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీ ఎస్ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. మల్లయ్య మాట్లాడుతూ రైతు వేదికలో నిరుపయోగంగా ఉన్న కుట్టు మిషన్లను అర్హులైన మహిళలకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అందజేయాలని మల్లయ్య కోరారు. తద్వారా 60 నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి చేకూరుతుందని తెలిపారు.మేదరి సునీల్ కనకం తిరుపతి పుల్యాల సురేష్ నదునూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం 30వ రోజు



**గణపురంమర్చి 04(ప్రజాజ్యోతి):**
గణపురం మండలం లోని ధర్మారావుపేట ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో 04-03-2025 మంగళవారం వరకు 30 రోజులు సజావుగా ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుంది.. ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశింధవ్ పేట గ్రామం దాదాపు 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక మహా యజ్ఞంలా ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలపడం జరిగింది..

## పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధికి నగదు

**గణపురం ప్రజాజ్యోతి మార్చి04**



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వా మి దేవాలయంలో హనుమ కొండ లో నివ సిస్తున్న బండి స్వరూప వారి యొక్క కుమా రు డు హేమంత్ గౌడ్ గారు వారి తండ్రి గారైన కీర్తిశేషులు బండి సాయిల్ గౌడ్ ( ఈనాడు విలేఖరి ) జ్ఞాపకార్థం శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాల యం అభివృద్ధి కొరకు 5016 రూపాయలను ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది.

## భూ,నీటి సంరక్షణ యాజమాన్యం పై ముగిసిన శిక్షణ



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 04**
మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండు రోజులపాటు నిర్వహించిన భూ,నీటి సంరక్షణ యాజమాన్యం పై నిర్వహించిన శిక్షణ మంగళవారం ముగి సింది. భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ వాలంటరీ హిమాయత్ సాగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు భూమి నీటి సంరక్షణ యాజమాన్యం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం 3, 4 తేదీల్లో నిర్వ హించారు. భూపాలపల్లి జిల్లా వ్యవసా య అధికారి విజ య భాస్కర్, రఘు నందన్ పాలంతరి సహాయ వ్యవసాయ సంచాలకులు కేసునేత వాలంటరీ వ్యవసాయ అధికారి ఎస్ అన్నపూర్ణ సహాయ వ్యవసాయ సంచాలకులు బాపూరావు రమేష్ వ్యవసాయ అధికారి ఐలయ్యలు పాల్గొన్నారు.

# బీఎస్పీ వాజేడు మండల నూతన కమిటీ ఎన్నిక

**- రాజ్యాంగ పరిరక్షణకై బీఎస్పీతో కలిసిరండి**
**- నియోజకవర్గ ఇన్చార్జ్ తడికల శివకుమార్**



**వాజేడు, మార్చి 04, ప్రజాజ్యోతి:** రాజ్యాంగ పరిరక్షణకై బహుజన సమాజ్ పార్టీతో కలిసి రావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, భద్రాచలం నియోజకవర్గ అదనపు ఇంచార్జ్ తడికల శివకుమార్ అన్నారు. వాజేడు మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశాన్ని భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షుడు, వాజేడు మండల ఇంచార్జ్ కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాజ్యాంగ రక్షణకై పాటుపడుతుందని, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 12 నుండి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కుల సంరక్షణకై నిరంతరం పోరాడుతుందని, భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1950 కి పూర్వం నివసిస్తున్నటువంటి అన్ని వర్గాల ప్రజలని ఎస్టీ జాబితాలో చేర్చాలని బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా చెప్పినప్పటికీ పాలక ప్రభుత్వాలు అది నెరవేర్చటంలో వైఫల్యం చెంది కొన్ని వర్గాల మధ్య అనేక సమస్యలకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 14, ఆర్టికల్ 17, ఆర్టికల్ 21, అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిష్కారం కొరకు బహుజన్ సమాజ్ పార్టీకీ ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ఆధిపత్య కులాల లోని పేదలు, మహిళలు రాజ్యాధికారం అందించడం ద్వారా సమస్యలన్ని పరిష్కారం అవుతాయని పునరుద్ఘాటించారు.నియోజకవర్గ అధ్యక్షుడు కొండ చరణ్ వాజేడు మండల బీఎస్పీ నూతన అధ్యక్షుడుగా కారం చిరంజీవికి నియామక పత్రాన్ని అందించారు.కొండ చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తు రాజకీయాలు బహుజన వాదానిదేనని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజనులు అంతా బీఎస్పి తో కలిసి రావాలని కోరారు. అదేవిధ ంగా కారం చిరంజీవి తన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రా లు ఇచ్చి మండల కమిటీని నియమి ంచుకున్నారు. వాజేడు మండల ఉపాధ్యక్షుడుగా దుర్గం దేవ సహా యం, ప్రధాన కార్యదర్శిగా జనగం కేశవరావు, కోశాధికారిగా జాడి రామకృష్ణ, కార్యదర్శి సాధనపెల్లి మోహన్ రావు, మండల ఇసీ నెంబ ర్ కుమ్మరి సర బాబులను నియ మించారు. ఎన్నికైన కమిటీ సభ్యు లు సెక్టార్ అధ్యక్షులను ఎన్నుకు న్నారు. బీఎస్పి నాయకులు కావేరి మధు, సప్పిడి సాంబశివరావు, కుమ్మరి ఏసు, సప్పిడి రాంబాబు, సప్పిడి బాబు, ఎస్.కె అజ్జు, గజ్జల శివ, గజ్జల శేషు కుమార్, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నిర్లక్ష్యమే రైతుల కు శాపంగా మారింది

**కాలువలకు గేట్లు ఏర్పాటు చేస్తే సాగునీటి సమస్య ఉండేది కాదు**
**దేవాదుల కాలువను పరిశీలించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి మార్చి04( ప్రజా జ్యోతి)**
రైతుల కోసం మాజీమంత్రి ముసలి కన్నీరు తో దయ్యాలువేదాలు వల్లించినట్లు ఉందని బి ఆర్ ఎస్ పదేళ్ల పాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉందని మాటల గారడితో రైతులను మభ్య పెట్టాలని తెలిపారు.సాగునీటి కోసం రైతులు ఆందోళన చెందరాదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు పంటలకు సాగునీరు అందిస్తామన్నారు.దేవాదుల కాలువను పరిశీలించి మాజీ మంత్రి నిర్లక్ష్యమే నియోజకవర్గ రైతాంగానికి శాపంగా మారిందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్టేషన్ ఘన్పూర్ మండలం బోయిని గూడెం వద్ద దేవాదుల 4 ఎల్ కెనాల్ ను పరిశీలించి సమస్యపై పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్ మండలాల రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఈరవెన్ను గ్రామ శివారులో గల దేవాదుల కాలువలో నీటిని పరిశీలించి సాగునీటితో



సస్యశ్యామలంగా ఉన్న పంట పొలాలను పరిశీలించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా బోయిన గూడెం వద్ద కాలువలకు గేట్లు ఏర్పాటు చేయలేదని,గేట్లు ఏర్పాటు చేస్తే రైతాంగానికి సాగునీటి సమస్య తలెత్తేది కాదని వివరించారు.నియోజక వర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉన్నారని తెలిపారు. రైతాంగానికి సాగునీరు అందించలని..రైతులు పంటలను కాపాడడమే లక్ష్యమన్నారు.కాలువలకు ఇరువైపులా ఉన్న చెట్లను, మట్టిని బోయినిగూడెం నుండి చెన్నూరు రిజర్వాయర్ వరకు కాలువను మరమ్మతువులు చేయించి రైతులకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, గడ్డం యాక సోమయ్య, వెంగళరావు, లావుడియా భాస్కర్, లోనే శ్రీనివాస్, మారుజోడు సంతోష్, కసిరబోయిన కృష్ణమూర్తి, గోనె మహేందర్ రెడ్డి, మాదాసు హరీష్ గౌడ్, ఏనుగు అంజిరెడ్డి, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, పశులాది వెంకటేష్, పసులాది యాకయ్య పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినిలు అవగాహన పెంపొందించుకోవాలి



**గణపురం మార్చి04( ప్రజా జ్యోతి)**
బాల్య వివాహాలపై విద్యార్థినిలు వగాహన పెంపొందిం చుకోవా లని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం అన్నారు. మం గళవారం గణపురం మోడల్ పాఠశాలలోచైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఇన్చార్జి సాయిరాం ఆధ్వర్యంలో బాల బాలికల సహాయార్థం ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి గుర్రం హాజరై, మాట్లాడుతూ విద్యకు దూం˘మై, బాల కార్మికులుగా ఉన్న, బాల్య వివాహాలు జరిగిన, బాధిత బాల బాలికలు ఉంటే 1098 /112 నంబర్ ను సంప్రదించాలని 24 గంటలు జిల్లా కేంద్ర ంలో పనిచేస్తుందని తెలిపారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ కళావతి , ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ



**కొడకండ్ల / జనగామ, మార్చి 04 (ప్రజాజ్యోతి) :**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని టీజీఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్, పెన్ను లను పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థిలకు పరీక్ష ఫ్యాడ్ , పెన్నులను పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దామెర రవీందర్, నేతి కొండయ్య ,గాజుల రాములు, లయన్స్ క్లబ్ సభ్యులకు పాఠశాల ప్రిన్సిపల్ తమ్మీ దిలీప్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మిత్రులు పరీక్ష ఫ్యాడ్ లు పంపిణీ చేసినందుకు టెన్త్ క్లాస్ విద్యార్థులు అత్యధిక మార్కులు తెచ్చుకుని జిల్లాలో ప్రధమ స్థానంలో ఉంటామని, పేద విద్యార్థులకు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# నేటి నుండే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎన్ చట్టం అమలు**

**రూల్స్ ను అధిక్రమిస్తే కఠిన చర్యలు : సిఐ మహేందర్ రెడ్డి**



**దేవరుప్పుల, మార్చి 04 (ప్రజాజ్యోతి) :** నేటి నుండే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎన్ చట్టం అమలులో ఉంటుందని, రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ మహేందర్ రెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ రాత పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు దృష్టి సాధించాలని వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలను సిఐ మహేందర్ రెడ్డి పరిశీలించారు. దేవరుప్పుల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సీఐ మహేందర్ రెడ్డి ఎస్సై సృజన్ కుమార్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు కలగాకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పరీక్ష మొదలైనప్పటి నుంచి పూర్తి అయ్యే వరకు అధికారులు, సిబ్బంది అంతా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ నెల 25 తేది వరకు పరీక్ష కేంద్రాల వద్ద 500 మీటర్ల దూరంలో 163 బిఎన్ఎస్ చట్టం అమలులో ఉంటుందని సిఐ మహేందర్ రెడ్డి అన్నారు. పరీక్ష జరిగే సమయంలో గుంపులుగా ఉండటం, ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించడం ,ఊరేగింపులు, చేయడం నిషిద్ధమని అలాగే పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**- నా చెల్లెల్లు,తమ్ముళ్లు భవిష్యత్తులో మంచి అధికారులు కావాలి**

**- పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్స్ అందజేసిన ఎన్ఎస్ యుఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రం లోని జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి (పరీక్షలకు సన్నద్ధం అవుతున్న) విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్సులు,పెన్నులు ఎన్ఎస్ యుఐ ములుగు జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మామిడిశెట్టి కోటి మాట్లా డుతూ.. చదువుతోనే ఉన్నత భవిష్యత్ ఉందని, మంత్రి సీతక్క కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి పిహెచ్ డి డాక్టర్ పట్టా పొంది నేడు రాష్ట్ర మంత్రిగా మనందరికీ సేవలు అందిస్తున్నారని అన్నారు.పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అద్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు యువ నాయకుడు దనసరి సూర్య సూచనల మేరకు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు కంపాస్ బాక్స్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.విద్యార్థులు రాష్ట్ర మంత్రి సీతక్కను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా ఎదిగి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు, యూత్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుమ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం సుమా ప్రవేట్ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు .మంగళవారం ఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి ఎంఈఓ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ మాట్లాడుతూ..మండల కేంద్రంలో ఉన్న సుమ ప్రైవేట్ పాఠశాలలో ఫ్యాన్లు,బాత్ రూమ్ లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు లేరని తెలిపారు.రేకుల షెడ్డులో విద్యా బోధన చేస్తున్నారని,విద్యార్థులు వర్షానికి తడవడం,ఎండకు ఎండడంతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.ఎస్ఎఫ్ఐ నాయకులు అనేకసార్లు సమస్యను తెలియజేసినా పాఠశాల నిర్వాహకుల పట్టించు కోవడం లేదని అన్నారు.ఆ పాఠశాలలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. మండల కార్యదర్శి బంటు చరణ్,కమిటీ సభ్యులు కోగిల చరణ్,కార్తీక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- ఆదివాసీ సేన మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ.**



**మంగపేట మార్చి 04 ప్రజాజ్యోతి.** మండలంలోని చుంచుపల్లి గ్రామంలోని చెంచులక్ష్మి ఎస్టి ఇసుక క్వారీ సొసైటీ, నరసింహ స్వామి ఎస్టీ ఇసుక క్వారీ సొసైటీలకు సంబందించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆదివాసీ సేన మండలం అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని చుంచుపల్లిలో స్థానిక విలేకరులతో పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ చుంచుపల్లి గ్రామంలోని ఒకటవ నెంబర్ ఇసుక రీచ్ కు సంబంధించి 2022 సంవత్సరంలో లక్ష క్యూ మీటర్లకు గాను ఒక్క క్యూబిక్ మీటర్ కు 220 రూపాయలు అందులో గిరిజన సోసైటీకి ఒక్క క్యూబిక్ మీటర్ కు 40 రూపాయలు, రైజింగ్ కాంట్రాక్టు కు ఒక్క క్యూబిక్ మీటర్ కు 180 రూపాయలు చొప్పున టీజీఎండీసీ చెల్లించాలని మొత్తం ఒక లక్ష క్యూబిక్ మీటర్లకు గిరిజన సొసైటీకి 40 లక్షల రూపాయలు రావాల్సి ఉందని, 2023 %-% 2024 సంవత్సరంకు సంబంధించి మూడు, నాలుగు నెంబర్లకు సంబంధించి ఒక్కో క్వారీకి 40 లక్షల చొప్పున రెండు క్వారీలకు మొత్తం 80 లక్షల రూపాయలు రావాల్సి ఉందని అన్నారు. అదే విధంగా ఐదవ నెంబర్ ఇసుక రీచ్ కు సంబంధించి నరసింహ స్వామి ఎస్టీ సొసైటీకి 40 లక్షల రూపాయలు రావాల్సి ఉందన్నారు. మొత్తంగా నాలుగు ఇసుక క్వారీలకు సంబందించి సుమారుగా ఒక కోటి 60 లక్షలు రావాల్సి ఉందన్నారు. ఇట్టి బిల్లులను టీజీఎండీసీ హైదరాబాద్, స్థానిక ఏటూరునాగారం టీజీఎండీసీ పిఓ పర్యవేక్షణలో నాలుగు ఇసుక క్వారీలకు సంబందించిన వే బిల్లులు, సంబంధిత పత్రాలను పరిశీలించి గిరిజన సొసైట ీలకు, రైజింగ్ కాంట్రాక్టర్లకు రావాల్సిన పెండి ంగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పోలేబో యిన ఆదినారాయణ కోరారు. ఇసుక క్వారీల కు సంబంధించి ఈసీ పర్మిషన్లు గడువు దాటి సంవత్సరం అయిందని, నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని చుం చుపల్లి గ్రామంలోని గిరిజన సొసైటీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిం చాలని ఆదినారాయణ కోరారు. పెండింగ్ బిల్లులు అందితే గిరిజనులు ఆర్థికంగా ఎదు గుతారని ఈ విషయంపై స్థానిక మంత్రి వర్యు లు, ఏటూరునాగారం టీజీఎండీసీ పిఓ, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు వచ్చేలా చూడాలని కోరారు.

## అంధుల పాఠశాలలో పరుశురాములు జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):** అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు, సామాజిక వేత్త మండల పరశురాములు జన్మదిన వేడుకలు మంగళవారం నగరంలోని ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అంధ విద్యాలయం మరియు అబ్జర్వేషన్ హోంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా మాజీ చైల్డ్ లైన్ నోడల్ కోఆర్డినేటర్ ఎం.డి. ఇక్బాల్ పాషా హాజరై మాట్లాడుతూ మండల పరశురాములు అంకితభావం కలిగిన సామాజిక సేవకులు అని ప్రశంసించారు. అనాథ పిల్లలకు ఆయన అందిస్తున్న సేవలు అత్యంత ప్రశంసనీయం తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాలను అంధ పిల్లల మధ్య జరుపుకోవడం ద్వారా వారిలో కుటుంబ వాతావరణాన్ని కలిగించడంతో పాటు, వారి ఆనందాన్ని పంచుకోవచ్చు అని సూచించారు. వరంగల్ జిల్లా శ్రేణులు అంధ పిల్లల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమావతి, మానస పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 04 ( ప్రజాజ్యోతి ) :-** స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘనపూర్ నందు మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మిసరగండ్ల సంపత్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో నిబద్ధతతో కూడుకున్నదో నేడు విద్యార్థులకు అర్థమైందని సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవాన్ని నేడు విద్యార్థులు అర్థం చేసుకున్నారని భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉన్నత హోదాలలో ఉండడానికి కృషి చేయాలని పట్టుదలతో చదివి చదువుకున్న పాఠశాలకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలోని దాదాపు 40 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లైన్ మెన్ డే వేడుకలు



**ఆత్మకూరు, మార్చి 4 (ప్రజాజ్యోతి):** ఘనంగా లైన్ మెన్ డే వేడుకలు నిర్వహించారు. ఆత్మకూరు సెక్షన్ ఆఫీసులో కేక్ కట్ చేసి తోటి లైన్ మెన్ లకు కేకు పంపిణి చేసుకున్నారు.ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో శ్రద్ధగా జాగ్రత్తగా, ప్రమాదాలకు తావు లేకుండా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని, విధి నిర్వహణలో నిబద్ధతతో అంకితభావంతో పనిచేసి ఈ వేసవిలో వినియోగదారుల మన్ననలు పొందాలని చెప్పారు. విధి నిర్వహణలో ఉత్తమంగా పనిచేసిన అన్మాన్ కార్మికుడు అన్నం కర్ణాకర్ ని శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు, ఏఎల్ఎం, జేఎల్ఎం, అన్ మెన్ కార్మికులు పాల్గొన్నారు.

# తలనీలాల మాయం దోషులను శిక్షించాలి

**- వర్ఫ్ బోర్డు సిఈఓ కు ఫిర్యాదు చేసిన అన్నారం గ్రామస్తులు జడల కృష్ణ**



**పర్వతగిరి, మార్చి 04 (ప్రజాజాతి)**

అన్నారం షరీఫ్ సయ్యద్ యాకూబ్ షావలి బాబా దర్గాలో తలనీలాలను మాయం చేసిన గొల్లపల్లి అశోక్ కుమార్, నారప్ప రాజు సుబ్బారావు లపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన జడల కృష్ణ వక్ఫ బోర్డు సీఈవో మమ్మద్ అసదుల్లాకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం హైదరాబాదులోని వర్ఫ బోర్డు సీఈఓ కు ఫిర్యాదు చేసిన లెటర్, ఫోటోలను విడుదల చేసి మాట్లాడుతూ వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలోని దర్గాలో మాయం చేసిన 60 లక్షల విలువైన తలనీలాలు (వెంట్రుకలు) మాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి రెండు సంవత్సరాల తలనీలాల డబ్బులు సుమారు 60 లక్షలను రికవరీ చేయాలని హైదరాబాద్ లోని వక్ఫ బోర్డు సీఈఓ మమ్మద్ అసదుల్లా ని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్ఫ బోర్డ్ సీఈఓ మాట్లాడుతూ అన్నారం దర్గాలో తలనీలాల మాయం విషయమై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ దాదాపు పూర్తి అయిందని, త్వరలో దోషులపై చట్టపరమైన కేసులు నమోదు చేయిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.

# ఘనంగా జేఎంజే పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




**దేవరుప్పుల, మార్చ్ 04, (ప్రజాజ్యోతి) :**

మండలంలోని మధాపురం గ్రామంలోని జేఎంజే పాఠశాలలో 12వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆరోగ్య సిస్టర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా రెవరెండ్ సిస్టర్ పౌలిన్, రెవరెండ్ సిస్టర్ శౌరీలు, రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ హాజరై చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. మారుతున్న పోటి ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం అన్నారు. తల్లితండ్రుల కళలను విద్యార్థులు సాధించాలని కోరారు. విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళలు కంటున్న తల్లిదండ్రుల కోర్కెలను నెరవేర్చేందుకు విద్యార్థులు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. కాగా విద్యార్థుల ఆటా, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిస్టర్ ప్రదీపిక, ఇన్యాసమ్మ, శ్వేత, సునీత, మౌనిక, జే.మౌనిక, సోమలక్ష్మీ, శాంతి తదితరులున్నారు. 41

# పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదు

**- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**
**- రెవెన్యూ వసూళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం**
**- ఆర్ఐ వారిగా పన్ను వసూళ్ల ను అడిగి తెలుసుకున్న కమిషనర్**
**- లక్ష్యాన్ని సాధించని రెవెన్యూ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ**



**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):**

పన్ను వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్ను వసూళ్ల పురోగతిపై రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ ల వారిగా ఇప్పటివరకు వసూళ్లు చేసిన సంబంధిత పన్నుల సమాచారాన్ని అడిగి తెలుసుకొని వసూళ్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సం. ముగింపుకు చేరుకునే సమయంలో ఆర్ఐ లు కనీస లక్ష్యాలను అందుకోకపోవడం సరికాదని, నిర్లక్ష్యాన్ని వీడి అంకితభావంతో పన్నులు సేకరించి లక్ష్యాలను సాధించాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఇప్పటివరకు తక్కువ శాతం పన్ను వసూలు జరిపిన బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ఐ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశించారు. ఇకముందు పన్ను వసూళ్లలో పురోగతి లేకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి రాజేశ్వర్, ఆర్ఓ లు యూసూఫొద్దిన్, షహజాది బేగం పాల్గొన్నారు.

# ఆదిత్య డిజి హై స్కూల్ లో ఘనంగా ఫేర్ వెల్ వేడుకలు

**హసన్‌పర్తి, మార్చ్-04(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండల కేంద్రంలోని ఆదిత్య డిజి హై స్కూల్ లో ఫేర్ వెల్ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యతిథులుగా మండల విద్యాశాఖాధికారి ఎర్ర రాజిరెడ్డి, పాఠశాల ఫౌండర్ చైర్మన్ కట్కూరి రాజిరెడ్డి, సంస్కృతాంధ్ర విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ సతీష్, నీట్ ప్రొఫెసర్ శ్యామ్ లు హాజరై మాట్లాడుతూ ఆదిత్య డిజి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న పాఠశాలని, చదువుతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో పాటు, యోగా, కరాటే తదితర అంశాలపై అవగాహన పెంపొందిస్తూ విద్యార్థినీ



విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో వుండటం, విద్యార్థినీ, విద్యార్థులకు విద్యావిధానంలో పాఠశాల ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమించి కష్టపడి విద్యాబోధన చేస్తున్నారని కొనియాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు రాణిరుద్రమదేవి, సీత రామచంద్రులుగా, లక్ష్మణ భరతులుగా, అమ్మ వారీగా, రైతులుగా తదితర నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, రాధ, రమ్య, వసుమతి, లావణ్య, నజీమ్, కవిత, రవళి, జ్ఞానేశ్వర్, కిరణ్, సిబ్బంది బషీర్ అహ్మద్, అనిల్, నరేష్, నాగరాజు, శివ, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందితునికి జైలు

**మహాముత్తారం,మార్చి 4. ప్రజాజ్యోతి**

మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 25 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపారు.ఎస్ఐ మహేం దర్ తెలిపిన వివరాల ప్రకారం

మండ లంలోని కనుకునూరు గ్రామానికి చెందిన అట్టెం మల్ల య్య (46) 2019లో మండలా నికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసినందుకు అప్పటి అడవి ముత్తారం ఎస్సై బి రాము అతనిపై అత్యాచారం మరియు ఫోక్సొ చట్టం కింద కేసు నమోదు చేశాడు.అప్పటి కాటారం సీఐ శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేశాడు.అతని తర్వాత సీఐ గా పని చేసిన హథిరాం మరి కొంతమంది సాక్షులను విచారించగా అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు.కేసు విచారణలో నిందితుడు అట్టెం మల్లయ్యపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి నారాయణ బాబు నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 25,000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా



కోర్టు లైసనింగ్ ఆఫీసర్ వెంకన్న ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టుకానిస్టేబుల్ రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డిని సీఐ నాగార్జున రావును అడవి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్లను, పిపీ కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు పిసిలను అభినందించారు. 26

# ఐహెచ్ ఆర్సీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బానోత్ వెంకన్న నియామకం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బానోత్ వెంకన్న నియామకయ్యారు. ములుగు జిల్లా గోవిందరావు పేట మండలంలోని గాంధీ నగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షుడు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని,మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కు కృతజ్ఞతలు తెలిపారు.ములుగు జిల్లా పూర్తి స్థాయి కమిటీని నియమించిన తర్వాత మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న పేర్కొన్నారు.

# ఘనంగా లైన్ మ్యాన్ దివస్



**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):** విద్యుత్ పంపిణీకి వెన్నెముకగా నిలిచే లైన్‌మెన్ మరియు గ్రౌండ్ మెయింటెనెన్స్ సిబ్బంది యొక్క అవిశ్రాంత అంకితభావం మరియు సేవలు గొప్పవని డి ఈ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం శంభుని పేట సబ్ డివిజన్ ఆఫీసులో లైన్ మ్యాన్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డిఈ మల్లికార్జున్, ఏడిఈ చంద్రమౌళి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని శంభునిపేట, కరీమాబాద్ మరియు మామునూర్ సెక్షన్ల విద్యుత్ సిబ్బందికి విద్యుత్ భద్రత నియమాలపై, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించుట గురించి వివరించారు. వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. రాబోయే వేసవి కాలంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేసవికి ముందే లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్లు అన్ని నిర్వహణ చేసుకొని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. సిబ్బందికి విద్యుత్ భద్రతా పరికరాలు అందజేశారు. మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు రవి, సంపత్, సురేందర్ మరియు సబ్ డివిజన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పింగిలి శ్రీ పాల్ రెడ్డి విజయంతో స్వీట్ల పంపిణీ



**మహాముత్తారం,మార్చి 4. ప్రజాజ్యోతి** నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగిలి శ్రీపాల్ రెడ్డివిజయం సాధించడం పట్ల ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పిఆర్టియు మండల కమిటీ పక్షాన స్వీట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కామిడీ సతీష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీ ఆర్ టి యు ముందంజలో ఉంటుందని అందుకే ఉపాధ్యాయ లోకం అధిక మెజార్టీతో శ్రీపాల్ రెడ్డి ను శాసనమండలికి పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డికి స్వీట్ తినిపించి సహకరించిన ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి కొంకల గీతారెడ్డి హనుమంతు ఉపాధ్యాయులు పాల్గొన్నారు మహాముత్తారము కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కూడా స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో రామ్ సింగ్ జయ మధుకర్ రావు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్న డియం హెచ్ఓ



**హసన్‌పర్తి, మార్చ్-04ప్రజాజ్యోతి:** హసన్ పర్తి యుపిఎస్సి లో ఆశా డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య పాల్గొన్నారు . డాక్టర్ అప్పయ్య గారు మాట్లాడుతూ జాతీయ కార్యక్రమాలైన ఎన్సీడీ ,టీబీ లెప్రసీ ,మరియు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలను 100% విజయవంతం చేయాలని దిశా దశ నిర్దేశం చేయడం జరిగింది. ఎన్ సి డి కార్యక్రమంలో 30 సంవత్సరముల పైబడిన వారిని 100% %వాఎతీవవఅఱఅస్త్ర% చేయాలని అలాగే బిపి, షుగర్ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తగిన ఫాలో అప్ సేవలు అందించాలన్నారు. అలాగే అసంక్రమిత వ్యాధుల పైన తగిన అవగాహన కల్పించాలన్నారు .ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి వైద్యాధికారి డా. భార్గవ్, డా. కృతిక,డా.సురేష్ పాల్గొన్నారు పిహెచ్ఎన్ మేరీ హెల్త్ సూపర్వైజర్స్ లచ్చులు, రుతమ్మ ఫార్మసిస్ట్, అజిత స్టాఫ్ నర్స్ విజయ కుమారి, హెల్త్ అసిస్టెంట్స్ ఏ నేమ్ లు ఆశాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వీడ్కోలు

**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం తల్లిదండ్రులు పెట్టుకున్న కళలను సహకారం చేసుకోవాలని పదవ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి జీవీవి సత్యనారాయణ సూచించారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో నిర్వహించనున్న పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ..విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు తొలిమెట్టు లాంటిదని,పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తేవాలన్నారు. 1988-89 విద్యార్థుల ప్రోత్సాహకాలు స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో1988-89 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహాలను అందజేశారు. హైదరాబాద్ సిటీ కాలేజీలో ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటాపురం మండలం బెస్త గూడెం గ్రామానికి చెందిన డాక్టర్ దుర్గం చిన్నికృష్ణ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ జిపిఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు ద్వితీయ,తృతీయ జిపిఎస్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.20వేలు పోలోజు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ జిపిఎస్ సాధించిన విద్యార్థినికి గణపతి రాజు శ్రీదేవి తన తల్లి జానకమ్మ జ్ఞాపకార్థం రూ.5వేలు అమ్మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఉపాధ్యాయులు కృష్ణ బాబు తెలుగు మీడియంలో అత్యుత్తమ జిపిఎస్ సాధించి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5వేలు అందజేశారు. కృష్ణ బాబు మాట్లాడుతూ..వచ్చే ఏడాది నుంచి అత్యధిక మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచిన విద్యార్థినికి అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్,జయరాములు మాట్లాడుతూ. .ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పోటీ తత్వాన్ని నింపేందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు గత మూడేళ్లుగా ప్రోత్సాహకాలను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం ఉపాధ్యాయులు పీర్ల కృష్ణ బాబు,గణపతిరాజు శ్రీదేవి,పోలోజు రాజేంద్రప్రసాద్ లను సన్మానించారు.




## మిర్చి రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**- తుమ్మల వెంకటరెడ్డి రైతు సంఘం రాష్ట్ర నాయకులు**



**వెంకటాపురం,మార్చి 4 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఈ నెల ఆరో తేదీన వెంకటాపురం మండల కేంద్రంలో జరిగే మిర్చి రైతుల జిల్లా స్థాయి సదస్సును రైతాంగం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన అనేక గ్రామాలు పర్యటించి మిర్చి క్షేత్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో 25 వేల ఎకరాలకు పైగా రైతులు మిర్చి పంటలను సాగు చేస్తున్నారని,గత రెండు సంవత్సరాలగా కనీస గిట్టుబాటుధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రకృతిలో వచ్చే మార్పులు వైరస్ నల్లి తెగులుసోకి దిగుబడి రాకపోవడంతో మిర్చిపంట అన్నదాతలను కుంగదిస్తుందని అన్నారు. ఎకరానికి 20 క్వింటాలు పండించిన రైతులను వేళ్లపై లెక్కపెట్టొచ్చని తెలిపారు. మిర్చి సాగుకు ఎకరానికి రూ.రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు పెట్టుబడులు అవుతున్నాయని,రైతులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఎకరానికి క్వింటాకు 25వేల రూపాయలు ప్రభుత్వమే చెల్లించి కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు తోట నాగేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గ్యానం వాసు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహా చారి,రైతు సంఘం నాయకులు జిమిడి బాబురావు,రాములు,ప్రవీణ్,నవీన్ పాల్గొన్నారు.

## నర్సరీల్లో మొక్కలు సంరక్షించాలి



**ఆత్మకూరు, మార్చి 04 (ప్రజాజ్యోతి):** నర్సరీల్లో మొక్కలు సంరక్షించాలని జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస రావు తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బందితో హనుమకొండ జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస రావు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో పనులు జరిగేలా చూడాలని ప్రతిరోజు ప్రతి గ్రామపంచాయతీలో 40 మందికి తక్కువ కాకుండా పనులకు వచ్చేలా చూడాలని ఆదేశించడం జరిగింది. మార్చి 2025 వరకు ఉన్న టార్గెట్ పనులు ఏవైతే ఉన్నాయో అనగా మెటీరియల్ మరియు లేబర్ సంబంధించిన బడ్జెట్ మొత్తం వినియోగించేటట్లు పనులు చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా గత మూడు సంవత్సరాలలో పెట్టిన ప్లాంటేషన్స్ కి ప్రతివారం క్రమం తప్పకుండా నీళ్లు పట్టించాలని 100 శాతం మొక్కలు బ్రతికి ఉండేలా చూసుకోవాలని అలాగే నర్సరీలను కూడా ప్రతిరోజు సందర్శించి 100 శాతం జర్మినేషన్ ఉండేలా చూసుకొని వర్షాకాలం వరకు మొక్కలు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ విమల, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీలు శ్రీధర్, రాము, టి ఏ లు సుధాకర్, శ్రీధర్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు వెంటనే రాజీనామా చేయాలి
- ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలు చేస్తాం
- సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య

**వరంగల్ సిటీ, మార్చి 4 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా జీ నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధుల కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునః సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. మిర్చి పంటకు కింటాకు 25 వేల రూపాయలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు 12 వేల రూపాయలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగా కొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కోరబోయిన కుమారస్వామి, ఆరూరి కుమార్, నమిండ్ల స్వామి హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, బషీర్, దుర్గయ్య, యారా ప్రశాంత్, మండలం ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను పట్టుకోవడంలో పోలీస్ జాగిలం కీలకం

- వరంగల్ సి పి అంబర్ కిషోర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, ప్రజా జ్యోతి**

నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం పోలీసు జాగిలాలు కీలకంగా నిలుస్తున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు నూతనంగా వచ్చిన పోలీస్ జాగిలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పరిశీలించారు. గత 28వ తేదిన మొయినా బాద్ లోని పోలీస్ జాగిలాల శిక్షణా కేంద్రంలో ఎనిమిది నెలల శిక్షణను పూర్తి చేసుకోని వచ్చిన ఐదు పోలీస్ జాగిలాలు వరంగల్ కమిషనరేట్ పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో చేరి విధులు నిర్వహించేందుకు సిద్దమయినాయి. ప్రేలుడు పదారా ధలను పసిగట్టే ఈ ఐదు జాగిలాల్లో మూడు బెల్జియన్ మాలినోస్, రెండు గొల్డె న్ రీట్రీవర్ జాతులకు చెందిన జాగిలాలు, వీటికి రానా, జానీ, దయా నా, మాక్స్, కైరో గా నామకరణం చేయడం జరిగింది. నూతనంగా వచ్చిన ఈ జాగిలాలను సంబంధించిన పూర్తి వివరాలను వరంగల్ పోలీస్ కమిషన ర్‌కు హ్యాండ్లర్లు వివరించారు. గతంలోని జాగిలాలు ఎన్నో ప్రేలుడు పదార్థాల ను పసిగట్టడంలో విజయం సాధించాయని పోలీస్ కమిషన ర్ గుర్తు చేసా రు. నూతనంగా వచ్చిన జాగిలాలకు మెరుగైన వసతిని ఏర్పా టు చేయా ల్సి ంది గా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు డిసిపి సురేష్‌కు మా ర్, ఆర్.ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్‌తో పా టు హ్యాండ్లర్లు రాజేష్ కుమార్, వెంకన్న, సురేష్, దిలిప్‌లు పాల్గొన్నారు.

## కె యు వర్సిటీ లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు




**హసన్‌పర్తి, మర్చి-04(ప్రజాజ్యోతి):**

కాకతీయ యూనివర్శిటీలో డా.బండారి సురేష్ మరియు ఏ యం ఎస్ ఏ కె యు ఆధ్వర్యంలో జనం కోసం ఆహర్నిశలు శ్రమిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెలుతున్న మన గౌరవ వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగి ంది. ఈ జన్మదిన వేడుకలో ఏ యం ఎస్ ఏ కె కుటుంబ సభ్యులు డా.వెంక టేశ్వర్లు,డా.సూరాసి కృష్ణ ,కాంట్రాక్షువల్ అసిస్టెంట్ ప్రొఫేసర్ కర్రే సదాశివ్, డా.విష్ణు,డా.బండి సంపత్ కుమార్,గుండు సురేష్ విధ్యార్థులు గుండు రాజే ష్,భరత్,వంశీ,అశోక్,ఉదయ్,ఆదర్శ విధ్యార్థులు పాల్గోనడం జరిగింది.

## గ్రామాల్లో నూతన పనులను గుర్తించాలి



**దామెర, మార్చి 04 (ప్రజాజ్యోతి):**

ఇజీఎస్ కూలీలకు పనులు కల్పించేందుకు గ్రామాల్లో నూతన పనులను గుర్తించాలని అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, ఇజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో 50 నుండి 100 మంది కూలీలకు తగ్గకుండా ప్రతిరోజు పని కల్పించాలని మరియు పౌల్ట్రీ పు కంపోస్ట్ బిట్లు అన్ని పనులు మార్చి 20వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలపడం జరిగింది. అలాగే నర్సరీ ఖాళీ బ్యాగులో కొత్తగా విత్తనాలు సేకరించి వేయాలని చెప్పడం జరిగింది అలాగే ఫారం పండు, ఫార్మేషన్ రోడ్డు, కొత్త పనులను గుర్తించి పంపించాలని తెలిపారు. వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## దిగువ కెనాల్ నీళ్లు రాక మరణమే శరణ్యం అంటున్న రైతన్నలు

- పేరుకే రైతులే రాజు అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు.
- దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు వెంటనే నీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి మార్చి 4 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో పేరుకే రైతులే రాజు సమయానికి నీరు అందక అష్ట కష్టాలు పడుతున్న అన్నదాతలు పొట్ట దశలో ఉన్న పంటలు చేతికి అందుతాయో లేదో అన్న సంకోచ ము లో అన్నదాతలు ఇంకొక నెల తర్వాత పంట చేతికి వస్తుందని రైతుల ఆవేదన. నీరు రాక మరణమే శరణ్యం అంటున్న అన్నదాతలు. భారతీయ జన తా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో యాసంగి పంటతో అయిన చేసిన అప్పులు మరియు ఇప్పు డు పెట్టుబడులకు తెచ్చిన అప్పులను తీర్చి వారి యొక్క కుటుంబాలను కాపాడుకోవాలని ఆశతో ఉన్న రైతులకు అన్యాయం జరుగుతుంది వేసిన పంట పొట్ట దశ నుండి ఇంకొక నెలలోపు చేతికి అందుతుంది అనుకునే క్రమంలో నీరు రాక పొట్ట దశలో ఉన్న పైరు ఎండిపోవడం చూసి మరణ మే శరణ్యం అంటున్న అన్నదాతలు నీరు అందక ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్న లకు వెంటనే నీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లేని యెడల వారి రైతే రాజుగా పిలిచే రైతన్నలకు చేయూత వారి హక్కుల కోసం బిజెపి ప్రభుత్వం పోరాడు తుందని తెలియజేస్తున్నాం. ఎద్దు ఏడిసిన ఏవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడుటట్టు చరిత్రలో లేదు అని గుర్తుపెట్టుకోండి. చివరగా రైతుల పార్టీ భారతీయ జనతా పార్టీ వారికి తక్షణమే దిగువ నీట ని పొలాలకు వదలాలని లేని యెడల రైతుల పక్షాన మండలంలో మేము మా భారతీయ జన తా పార్టీ కార్యకర్తలం రైతులను ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరి స్తున్నాము. కంచర్ల శంకరయ్య, జనగాని కృష్ణయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, కోడెం రమేష్, చేదురాల వెంకటేష్, అల్లి కుమార్, చదరం రాకేష్, ఠాకూర్ శాంసింగ్, ఎడ్ల రగోతం రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, కొమ్మిడి లచ్చి ఒడ్డి, బొక్కల పాటి కుమార్, సాతూరి సురేందర్, ఫోలు బిక్షపతి, మన్నుర్తి తిరుపతి, రైతులు భాష బోయిన బిక్షపతి, చిలువేరి రవి, మద్దె బోయిన రవి, కుక్కల ఐలయ్య, కొక్కు రవి, పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో వృద్ధుడి మృతి

**మరిపెడ, మార్చి 04 (ప్రజాజ్యోతి)**



అనారోగ్య కారణాలతో వృద్ధుడు రోడ్డుపై కుప్పకూలి మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి సాయిలు(80) పని నిమిత్తం బంగ్లాకు వచ్చాడు. ఈ క్రమంలోనే మరిపెడలోని సుబ్లేడు ఆటో స్టాండ్ వద్ద ఓ షాపు వద్ద అనారోగ్య కారణాలతో పడిపోయాడు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మల్కా కొమురయ్య గెలుపు బీజేపీ కి నాంది

- బిజెపి గెలుపుతో మండలంలో సంబరాలు



**భీమదేవరపల్లి మార్చి 4 ప్రజా జ్యోతి..**

..భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్విట్లు పంచారు.తదనంతరం అయన మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య విజయం కోసం ఏకపక్షంగా తీర్పునిచ్చి న ఉపాధ్యాయ లోకానికి బిజెపి వందనాలు తెలియ జేసారూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం ,నేటి కాంగ్రెస్ ప్రభుత్వలు ఉపాధ్యాయ లోకంపైన కక్ష దొరినితో వ్యవహరింస్తున్నయని ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తన ఆలోచన విధానంను మార్చుకోవాలని అన్నారు. మాజీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృధ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ 317 జి ఓ కు వ్యతిరేకంగా బండి సంజయ్ నేతృత్వములో బిజెపి పార్టీ మాత్రమే విరోచ్చితంగా పోరాడినదని రాబోయే భవిష్యత్తు లో కూడ అన్ని వర్గాల సమస్య పరిష్కారం కోసం పోరాటంలో ముందుఉండేది కూడ బిజెపి యేనని మంత్రి పొన్నం ప్రభాకర్ నరేంద్రమోడీని, కేంద్ర మంత్రులను ఇష్టరీతిలో మాట్లాడుతున్నారు. బీజేపీ పై మాట్లాడే హక్కు పొన్నం ప్రభాకర్ కి లేదు అని. కరీంనగర్ నుండి వలస వచ్చిన పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎం అభివృద్ధి చేసినారు ముఖ్యంగా భీమదేవరపల్లి మండలం లో ఒక హాస్పటల్ కట్టిండా. ఒక స్కూల్ కాట్టిండా ఒక కాలేజీ కట్టిండా. ఒక స్కూల్ టాయిలెట్ రూమ్స్ కట్టించలేని మంత్రి పొన్నం ప్రభాకర్ అని తెలియజేసారు. బీజేపీ గురించి మాట్లాడితే అడ్డుకుంటాం అని తెలియజేయండం జరిగింది.దొంగల కొమురయ్య. గుండెల్లి సదానందం. మ్యాకల రాజు. అంబీర్ కవిత. దొంగల వేణు. బొజ్జపురి పృధ్వీరాజ్. కంకల సదానందం. లక్కీరెడ్డి మల్లారెడ్డి. గద్ద రాజేందర్. రగునాయకుల ప్రదీప్ రెడ్డి. సోప్పరి నవీన్ పాల్గొన్నారు

# సమానత్వంతోనే సమాజ పురోగతి

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, ప్రజా జ్యోతి**

ఎలాంటి అవాంతరాలు లేకుండా స్త్రీ, పురుష సమానత్వంతోనే సమాజం పురోగతిని సాధిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో యాక్సిలరేట్ యాక్షన్ అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గతంలో బాలబాలికల నిష్పత్తితో పాటు విద్యలోనూ వ్యత్యాసం ఉండేదని, కానీ అది నేడు తగ్గిపోతూ వస్తుందన్నారు. సమాజంలో వివిధ అవకాశాలను పొందేందుకు మహిళలకు సమాన హక్కులు రాజ్యాంగంలో కల్పించబడ్డాయన్నారు. మహిళలకు ఉన్నత విద్యను అభ్యసించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలియజేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉమెన్స్ సెల్ డైరెక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీధర్ కుమార్ లోథ్, తిరునహరి శేషు, మహిళా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## చేపల వేటకు వెళ్లి విద్యుదాఘాతంతో మృతి

**- పురుషోత్తమాయగూడెం వద్ద ఘటన**

**మరిపెడ,మార్చి04(ప్రజాజ్యోతి)**

చేపల వేట నిండు ప్రాణం బలిగొంది.. వేసవిలో సరదాగా వాగులో చేపలు పట్టేందుకు వెళ్లిన యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం వద్ద ఆకేరు వాగులో మంగళవారం జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం పురుషోత్తమయా గూడెం గ్రామానికి చెందిన జర్పుల కోట అరుణ దంపతులకు ఇద్దరు సంతానం సందీప్, శశి కుమారులు. దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తుండగా కుమారులు చదువుకుంటున్నారు. కాగా చిన్న కుమారుడు ఇటీవల ఇంటర్ విద్య పూర్తి చేసి ఇంటివద్దే ఉంటున్నాడు. ఈ క్రమంలో జర్పుల కోట చిన్న కుమారుడు శశి(20)వారి బంధువులతో కలిసి గూడెం సమీపంలోని ఆకేరు వాగులో చేపలు పట్టేందుకు వెళ్లారు. కరెంటు తీగతో చేపలు పట్టేందుకు ప్రయత్నించగా అది విఫలమై దృదాఘాతనికి గురై శశి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## వికలాంగులతో పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, ప్రజా జ్యోతి.**

హనుమకొండ జిల్లా కేంద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగుల తో కలిసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తొలుత మానసిక వికలాంగుల పిల్లలు డాన్స్ ప్రోగ్రాం తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.. అన్ని ఉండి అందరితో హుందాతనంగా జన్మదిన వేడుకలను అంగు ఆర్భాటాలతో చేసుకుంటున్న తరుణంలో ఒక సామాన్య వ్యక్తిగా సాదాసీదాగా మానసికంగా ఇబ్బంది పడుతున్న చిన్నారుల మధ్య వేడుకలను చేసుకోవడం తన యొక్క పూర్వజన్మ సుకృతంగా, నా తల్లిదండ్రుల అదృష్టంగా భావిస్తున్నట్లు భావోద్వేగంతో తెలియజేశారు, తన జన్మదినము సందర్భంగా మనోవికాస కేంద్రంలో మానసికంగా ఇబ్బంది పడుతున్న చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. తన పుట్టినరోజు కానుకగా చిన్నారులకు బహుమతులను పంచిపెట్టి వారితో కలిసి భోజనం వడ్డించి వారి ఆలనా పాలన చూచుకొనుటకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నిర్వాహకులకు తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు మానసిక పిల్లలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలు మండల కమిటీ దృష్టికి తీసుకురండి

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్**

**ఆత్మకూరు, మార్చి 4 (ప్రజాజ్యోతి):**

గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం మేము చూపెడతామంటూ.. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ప్రజా ప్రభుత్వ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గూడెప్పాడు, అగ్రంపాడు, కొత్తగట్టు, మల్కపేట గ్రామాలలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం 6 గ్యారంటీల అమలు చేసినటువంటి అభివృద్ధి పనుల గురించి, కావలసిన పనుల గురించి మరియు ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన చేసినందుకు ఆ గ్రామ ప్రజలు ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, గూడెప్పాడు ఏఎంసి చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్వతగిరి రాజు, కంచె రవి కుమార్, అంబటి రాజస్వామి, బోరిగం స్వామి, ఎంకతాళ్ళ రవీందర్, రేవూరి జయపాల్ రెడ్డి, ముద్దం సాంబయ్య, ఎండి గఫూర్, మార్క్ రజినికర్, ఉడుత మహేందర్, హర్షం వరుణ్ గాంధీ, ఏరుకొండ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే కడియం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : మార్చి 04, ప్రజా జ్యోతి**

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జమదాగ్ని శ్రీ కంఠమేశ్వర స్వామి - సూరమాంబ దేవి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవలలో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు, గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లీ దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గౌడ కులస్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు



**హసన్‌పర్తి, మార్చ్-04(ప్రజాజ్యోతి):**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా హసన్ పర్తి డివిజన్ లో బస్టాండ్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తమ అభిమాన నాయకుడికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి. మరియు మహేందర్ రెడ్డి. తిరుపతి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గం మరియు మండల అభివృద్ధి పథకంలో ముందుకుపోతూ నిరంతరాయంగా కృషి చేస్తున్నారంటూ ఇలాగే ఆయురారోగ్యాలతో ముందు ముందు రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూన్నామని తెలిపారు. కిసాన్ సెల్ అధ్యక్షులు, మండలాధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మహిళా అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఎస్సీ బీసీ మైనారిటీ, ప్రతినిధులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంరాయపర్తి మండలం మొరిపిరాలగ్రామం జానకమ్మ బండ తండాలోనేతవత్ సోమ్లా కుమారుడు ప్రవీణ్ - స్వర్ణ వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్‌స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ అనిరెడ్డి యాకుబ్ రెడ్డి, మండల పార్టీ నాయకులు నాగపూరి అశోక్ గౌడ్, చిల్వేరు సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు పలు సూచనలు



**వాజేడు, మార్చి 04, ప్రజాజ్యోతి:**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రహీల్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి శిక్షణ ఇచ్చి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకత, ప్రాముఖ్యత గురించి ఆశా కార్యకర్తలకు వివరించారు. అసంక్రమిత వ్యాధులైన బీపి, షుగర్ వ్యాధుల గురించి స్క్రీనింగ్ చేసి వ్యాధులను గుర్తించి చికిత్సనిచ్చి ప్రమాదభరిత పరిస్థితులు కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనల చేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా వడగాలుల వలన వడదెబ్బ తో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలకు తెలియజేశారు. అన్ని జాతీయ కార్యక్రమాల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రహీల్, హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.